కేజీబీవీ ఎదుట నిరసన తెలుపుతున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

పాలాల పండుగకు పంపడం లేదంటూ విద్యార్థుల ఆందోళన

కెరమెరి, ఆగస్టు 31: పొలాల అమవాస్య పండుగకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వడం లేదంటూ విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు శనివారం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని కేజీబీవీ గేట్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. సోమవారం పండుగ ఉండడంతో శనివారం ఉదయం మోడి పాఠశాలకు వచ్చిన విద్యార్థినులను కనీసం గేటు లోపలికి రానివ్వకుండా సాయంత్రం వరకు బయటే వేచి ఉంచడంపై ధ్వజమెత్తారు. అన్ని పాఠశాలల్లో సెలవులు ఇవ్వగా మోడీ కేజీబీవీలో అనుమతి ఇవ్వకపోవడంపై విసిగిపోయిన తల్లిదండ్రులు గేట్ ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో సిబ్బంది సాయంత్రం 6 గంటల ప్రాంతంలో రాతపూర్వకంగా లెటర్ రాయించుకొని విద్యార్థులను ఇంటికి పంపించారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నస్పూర్, ఆగస్టు 31 : వాతావరణ శాఖ సూచనల మేరకు భారీ వర్షాల దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే 2, 3 రోజులు జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని, జిల్లాకు ఎల్లో అలెర్ట్ ఉందని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైతేనే బయటకురావాలని సూచించారు. ప్రజలకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేవించారు. ప్రజలు సాయం కోసం కంట్రోల్ రూమ్ నంబర్ 08736-250501ను సంప్రదించవచ్చని తెలిపారు.

పారిశుధ్య పనులు వేగవంతం చేయాలి

కోటపల్లి, ఆగస్టు 31 : గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని అధికారులను డీపీవో వెంకటేశ్వర్ రావ్ ఆదేశించారు. కోటపల్లి, షట్‌పల్లి, మల్లంపేట గ్రామ పంచాయితీలను శనివారం ఆయన సందర్శించారు. పారిశుధ్య పనుల నిర్వహణపై సూచనలు చేశారు. షట్‌పల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డీపీవో విద్యార్థులతో మాట్లాడి, పారిశుధ్య పాఠాలు బోధించారు. కోటపల్లి వైన్‌షాప్ ఎదుట చెత్త ఉండగా, దుకాణం యజమానికి రూ.5 వేల జరిమానా విధించారు. మండల పంచాయతీ అధికారి, ఇన్‌చార్జి ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 31 : వినాయక నవరాత్రోత్సవాలు, మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆసిఫాబాద్ డీఎస్పీ సదయ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శనివారం సీఐ సతీశ్‌తో కలిసి ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు సయ్యద్ నిసార్, అబ్దుల్ రహమాన్, మీర్ సాబీర్ అలీ, బిన్ యాహియా, మన్సూర్ బిన్ అబ్దుల్ రాబ్, సలాం, అహ్మద్, సలీం బేగ్, ఇమ్రాన్, కైజర్, హారుణ్, జాఫర్ సాదిక్ హుస్సేన్, ఫైజల్, యుదాసిర్, అబ్దుల్ ఆలం, హనన్ పాల్గొన్నారు.

ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయం

కాగజ్‌నగర్, ఆగస్టు 31 : ప్రజల శాంతిభద్రతే పోలీసుల ధ్యేయమని కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ అన్నారు. పట్టణంలోని కాపువాడలో శనివారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 100 బైక్‌లు, 3 ఆటోలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శంకరయ్య, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు సుధాకర్, రమేశ్, ఆయా మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 31 : భారీ వర్షసూచనల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. కలెక్టరేట్‌లో శనివారం ఎస్పీ శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ ఆర్డీవోలు లోకేశ్వర్ రావు, సురేశ్‌తో కలిసి టెటీకాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో సమీక్షా నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, నీటిపారుదల శాఖల అధికారులు పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారుల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు..

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్‌లో అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, జిల్లా రవాణాశాఖ, మున్సిపల్ కమిషనర్లు, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, రోడ్లు భవనాలు, పోలీస్, భారత జాతీయ రహదారుల సంస్థ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, ఆబ్కారీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయ సందర్శన..

కాగజ్‌నగర్, ఆగస్టు 31 : కాగజ్‌నగర్ ఎంపీడీవో కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అధికారులు సమన్వయంతో పొరపాట్లు లేని ఓటరు జాబితా తయారుచేయాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, అదనపు పంచాయతీ అధికారి ఉమర్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, ఎంపీడీవో రమేశ్ పాల్గొన్నారు.

కౌటాలలో పర్యటన..

కౌటాల, ఆగస్టు 31 : కౌటాల మండలంలో కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆకస్మికంగా పర్యటించారు. ప్రధాన రహదారి నుంచి కుంబారి.., ముత్తంపేట నుంచి పార్డీ వెళ్లే రోడ్లు పూర్తిగా గుంతలమయంగా మారగా, పంచాయతీ రాజ్ అధికారులు రోడ్డు మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపించారు. ఆ రోడ్లను పంచాయతీ రాజ్ ఇంజినీర్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. బురద ఉన్నందున మొరం వేస్తే వర్షాలకు మళ్లీ కొట్టుకుపోయి ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ముత్తంపేట-పార్డీ రోడ్డులో కంకర క్రషర్లు ఉండడం వల్ల అధిక లోడ్‌తో లారీలు వెళ్లి రోడ్డు చెడిపోతున్నదని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధిక లోడ్‌తో వెళ్లే లారీలను అదుపు చేయడంతో పాటు క్రషర్ల నుంచి కంకర తీసుకొని గుంతలను పూడ్చాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయాన్ని పరిశీలించారు. కార్యాలయ భవనం వర్షానికి ఉరుస్తుండడంతో ప్రస్తుతానికి స్లాబ్‌పైన లేయర్ వేస్తూ వాటర్ ప్రూఫ్ వేయాలని ఏఈకి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ పుష్పలత, ఏఈ మక్బూల్ తదితరులున్నారు.

నవరాత్రోత్సవాలకు ప్రత్యేక బందోబస్తు

విరమణ ఎస్ఐని సన్మానిస్తున్న ఎస్పీ

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 31 : జిల్లాలో వినాయక నవరాత్రోత్సవాలకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలో 800 మంది పోలీస్ అధికారులను, సిబ్బందిని నియమించినట్లు వివరించారు. జిల్లావ్యాప్తంగా 1,200 ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గణేశ్ మండపాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, కేవలం మండపానికి సంబంధించిన సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే రూపొందించినటుల తెలిపారు. అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందించాలని సూచించారు.

విరమణ ఎస్ఐలకు సన్మానం..

జిల్లాలో ఎస్ఐలుగా పనిచేసి విరమణ పొందిన ప్రకాశ్ చంద్ర మిశ్రి, ఎం రాములును ఎస్పీ సన్మానించారు. జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఇన్‌స్పెక్టర్లు రాణాప్రతాప్, పెద్దయ్య, అంజన్న, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు విజయ శంకర్ రెడ్డి, ఏవో శ్రీనివాస్, సూపరింటెండెంట్స్ జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అక్రమార్కుల జాబితా సిద్ధం..

జిల్లాలో అక్రమ కార్యక్రమాల నిర్మూలనలో భాగంగా అక్రమాలకు పాల్పడే వారి జాబితా సిద్ధం చేసినట్టు, వారిపై పీడీయాక్ట్ నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. భూ కబ్జాలకు పాల్పడేవారు, అక్రమంగా భూమిని ఆక్రమించి యజమానులను బెదిరించేవారు, లైసెన్స్ లేకుండా అధిక వడ్డీలకు ఫైనాన్షియల్ చిట్టీలు నడుపుతున్న వారు, చైన్ మార్కెటింగ్ పేరుతో డబ్బు వసూలు చేసేవారు, జిల్లాలో ఆన్‌లైన్ ద్వారా రెట్టింపు డబ్బు ఇస్తామని మోసం చేసిన వారు, అక్రమంగా పశువులను రవాణా చేసిన వారి జాబితా సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు సమాచారం ఉంటే డయల్ 100 లేదా 87126 70505 నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు.

కేజీబీవీ హాస్టల్ తనిఖీ

మందమర్రి రూరల్, ఆగస్టు 31 : మండల కేంద్రంలోని కేజీబీవీలోని హాస్టల్‌ను శనివారం ఎంపీడీవో రాజేశ్వర్ తనిఖీ చేశారు. వసతి గృహంలో వంటశాల, మెనూను పరిశీలించారు. ఆయన వెంట స్పెషల్ ఆఫీసర్ సునీతకు పలు సూచనలు చేశారు.

పాఠశాలల పనితీరును పర్యవేక్షించాలి

ఆసిఫాబాద్ టౌన్, ఆగస్టు 31 : గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలల పనితీరును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారులు, ఏటీడీవోలు, ఏసీఎంవోలు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని గిరిజన సంక్షేమ పాఠశాలలో విద్యను బలోపేతం చేయాలన్నారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని ఏ ఒక్క పాఠశాల మూసి ఉంచకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సమయపాలన

మాట్లాడుతున్న పీవో ఖుష్బూ గుప్తా

పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన వైద్య సేవలను అందించాలని ఆదేశించారు. సమావేశంలో ఆసిఫాబాద్ ఏసీఎంవో ఉద్దవ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పిల్లల సంరక్షణకు కృషి

రెబ్బెన, ఆగస్టు 31 : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల సంరక్షణకు కృషి చేస్తున్నట్లు కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. మండలంలో శనివారం పర్యటించారు. నంబాల అంగన్‌వాడీ కేంద్రం, రెబ్బెన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో రిజిస్టర్, పరిసరాలు, పిల్లలకు అందిస్తున్న పోషకాహారం స్టాక్ పరిశీలించారు. రెబ్బెన పీహెచ్‌సీలో వార్డులు, మందుల స్టాక్, రిజిస్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి, మెనూ ప్రకారం భోజనం అందించాలని అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తహసీల్దార్ రామ్మోహన్‌రావు, ఆర్ఐ ప్రేంకిరణ్ తదితరులున్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

కాసిపేట, ఆగస్టు 31 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాస్థాయి పాఠశాలల ఫుట్‌బాల్ పోటీలు(అండర్-14)కు కాసిపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి బానోత్ విష్ణు ఎంపికైనట్లు హెచ్ఎం మామిడిపెల్లి సాంబమూర్తి తెలిపారు. పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మందమర్రి మండలం బొక్కలగుట్టలోని హెవన్ ఆఫ్ హోప్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. శనివారం హెచ్ఎంతో పాటు, వ్యాయామ ఉపాధ్యాయుడు భూక్యా రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వరూప, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

మహిళ ను ఢీకొన్న కారు

సిర్పూర్(యు), ఆగస్టు 31 : మండలంలోని సోయంగూడ సమీపంలో రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ఆదివాసీ మహిళ మెస్రం నీలాబాయిని శనివారం గుర్తుతెలియని కారు ఢీ కొట్టింది. దీంతో తీవ్రగాయాలయ్యాయని ఎస్ఐ రామకృష్ణారావు తెలిపారు. స్థానికులు 108 అంబులెన్స్‌లో జైనూర్ ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బేస్ లైన్ టెస్ట్ నిర్వహించాలి

కాసిపేట, ఆగస్టు 31 : వెనుకబడిన విద్యార్థులకు బేస్ లైన్ టెస్ట్ నిర్వహించి, బేసిక్ తరగతులు కొనసాగించాలని మండల నోడల్ ఆఫీసర్ రాథోడ్ రమేశ్ సూచించారు. ఎల్ఐపీలో భాగంగా కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీని శనివారం ఆయన సందర్శించారు. 9వ తరగతిలో నేరుగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. 10వ తరగతి విద్యార్థులతో సమావేశమై, పలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగమల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరుద్యోగ ఫోరం రాష్ట్ర నేత అరెస్ట్

తాండూర్, ఆగస్టు 31 : జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన సందర్భంగా తాండూర్ మండలానికి చెందిన తెలంగాణ నిరుద్యోగ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీకృష్ణదేవరాయలును శనివారం పోలీసులు అరెస్టు చేశారు. పోలీస్ స్టేషన్‌లో శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ.. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఉప ముఖ్యమంత్రికి నిరుద్యోగుల సమస్యలు తెలిపేందుకు వెళ్లకుండా పోలీసులు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు.

ఐక్య సంఘాల అధ్యక్షుడిగా శ్రీహరి

హాజీపూర్, ఆగస్టు 31 : ఐక్య ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఉద్యోగుల సంఘ కార్యాలయంలో శనివారం నిర్వహించిన వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల సన్నాహక (తెలంగాణ ఉద్యోగుల జేఏసీ) సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ పిలుపు మేరకు సీపీఎస్ విధానానికి వ్యతిరేఖంగా సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహక దినంగా పాటించేందుకు అన్ని ఉద్యోగాల సంఘాలు మద్దతు తెలిపాయన్నారు. అదే రోజు జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పొన్న మల్లయ్య, శ్రీపతి బాపురావ్, నాగుల గోపాల్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

తిర్యాణి, ఆగస్టు 31 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎస్ఐ తీగల మాదవ్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా వాలీబాల్ ఎంపిక పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి సాంబశివరావు, గిరిజన సంక్షేమ క్రీడల అధికారి మీనారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎంపికైన జట్టును ఉమ్మడి జిల్లాస్థాయి జోనల్ పోటీలకు ఎంపిక చేస్తామని పీడీ లక్ష్మణ్ తెలిపారు. ఆశ్రమ పాఠశాల హెచ్ఎం శంకర్, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కోర్టు భవనం పరిశీలన

మందమర్రి, ఆగస్టు 31: మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణానికి మంజూరైన నూతన కోర్టు ఏర్పాటుకు సింగరేణి సంస్థకు సం బంధించిన గతంలో సీఐఎస్ఎఫ్ క్యాంపు కొనసాగిన బ్యారక్ భవ న సముదాయాన్ని శనివారం మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు సింగరేణి అధికారులతో కలసి పరిశీలించారు. గతంలో సీఐఎస్ఎఫ్ క్యాంపు బ్యారక్‌లో వినియోగించిన హాలు, భోజనహాలు, ఇతర గదులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, బెల్లంపల్లి న్యాయ మూర్తులు సంపత్, ముఖేశ్ కుమార్, ఏఓ మంజుల, సూపరింటెండెంట్ రాంబ్రహ్మాచారి, మండల తహశీల్దార్ సతీశ్ కుమార్, సీఐ శశీధర్ రెడ్డి, సింగరేణి మందమర్రి ఏరియా ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ అధికారి వెంకట్‌రెడ్డి, డీవైజీఎం(సివిల్) జయప్రకాశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 31 : మంచిర్యాల జిల్లాకేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మాతృ ఛాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గద్దర్ అవార్డులు

శ్రీరాంపూర్, ఆగస్టు 31 : కోల్‌బెల్ట్ శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన సింగరేణి కళాకారుడు దమ్మాల శ్రీనివాస్‌కు గద్దర్ అవార్డు లభిం చింది. శనివారం వరంగల్ జిల్లా తొర్రూర్‌లో గద్దర్ కూతురు వెన్నల, తెలంగాణా క్రాంతదల్ అధ్యక్షుడు పృథ్వీ, ప్రొఫేసర్ కాసీంల ఆధ్వ ర్యంలో గద్దర్ పురస్కార్ అవార్డులు అందించారు. జాతీయ సాహితీ పురస్కార గ్రహీత పసునూరి రవీందర్, అంజన్న, ఉస్మానియా దళి స్టూడెంట్ అధ్యక్షులు నళిగంటి శరత, కళాకారులు రాంనర్సయ్య పాల్గొన్నారు.

దండేపల్లి, ఆగస్టు 31 : నెల్కివెంకటాపూర్ గ్రామానికి చెందిన ధూం ధాం ఉద్యమ గాయకుడు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు ముల్కల్ల మురళి గద్దర్ పురస్కారం అందుకున్నారు. గిద్దె గళం అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా ఆ వ్యవస్థాపక అధ్యక్షుడు రామనర్సయ్య ఆధ్వర్యంలో గిద్దె గళం కళా సంస్థ-తెలంగాణ భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో అందజేశారు.

వసతి గృహం తనిఖీ

హాజీపూర్, ఆగస్టు 31 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని డీడీ రవీందర్‌రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెనూ ప్రకారం భోజనం అందుతుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్, స్టోర్ రూం, వసతి గృహ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
ఎంట్రెన్స్ లేకున్నా B.Ed!
★మేనేజ్‌మెంట్ సీట్...! వాయిదాల్లో తక్కువ ఫీజు. సంప్రదించండి: JN B.Ed కాలేజీ, వేములవాడ. సెల్: 92469 32088. NTK-0000
ADMISSIONS
★Seats available in Engineering, Medical & other Courses in Colleges of Hyderabad. Contact: 7799111873, 7799111874. NT-333107-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

మాట్లాడుతున్న జిల్లా కార్యవర్గ సభ్యుడు కలీందర్ అలీ ఖాన్

జన్నారం, ఆగస్టు 31 : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కలీందర్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పండుతున్నారు. షరతులు లేకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నింటినీ అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దాసరి తిరుపతి, జిల్లా సమితి సభ్యుడు మిట్టపెల్లి పౌలు, చాడ మహేందర్‌రెడ్డి, మామిడి విజయ్, బియ్యాల రాజేశం పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధపెట్టాలి

నస్పూర్, ఆగస్టు 31 : వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని కుమ్రంర భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలను శనివారం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వరితో కలిసి సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులు, తరగతి గదులు, వంటశాల, ఆహార సామగ్రిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, నాణ్యమైన విద్యాబోధన చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఒకరి ఆత్మహత్య

దండేపల్లి, ఆగస్టు 31 : దండేపల్లి మండలం గూడెం గ్రామానికి చెందిన గోపతి రవి(42) జీవితంపై విరక్తితో శనివారం ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ ఉదయ్‌కిరణ్, కుటుంబ సభ్యులు తెలిపారు. రవి కొన్నేళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. వైద్యం దవాఖానల చుట్టూ తిరిగాడు. ఈ క్రమంలో అప్పులు చేశాడు. కష్టంగామారడంతో తరుచూ భార్య సుమలతతో చెప్పుకుంటూ బాధపడేవాడు. ఈ క్రమంలో శనివారం ఉదయం 5 గంటల సమయంలో పత్తి చేనుకు వెళ్లి పురుగుల మందు తాగి, ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు సమీపంలోని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందిట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుట్టు మిషన్లు, సైకిళ్ల పంపిణీ

కాసిపేట, ఆగస్టు 31 : కాసిపేట మండలం దేవాపూర్‌లో ఓరియంట్ గోల్డ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గట్రావ్‌పల్లి, గురువాపూర్ మహిళలకు కట్టు మిషన్లు అందించారు. దేవాపూర్ ప్రభుత్వ పాఠశాలలోని ఇద్దరు విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎల్‌సీఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ గొంది వెంకటరమణ మాట్లాడుతూ.. కట్టు మిషన్లు జీవనోపా